క్లుప్తంగా

షంషీర్ ఊరేగింపు



వి.కొత్తకోటలో షంషీర్‌ను ఊరేగిస్తున్న గ్రామస్తులు

విడపనకల్లు: వి.కొత్తకోట గ్రామంలో హజరత్ షేక్ బడేషావలి ఖాద్రి ఉరుసులో భాగంగా బుధవారం షంషీర్‌ను ఘనంగా ఊరేగించారు. తొలుత పూలతో అలకంరించిన షంషీర్‌ను అశ్వంపై ఉంచి వీధుల్లో ఊరేగించారు. ఉరవకొండ, కర్ణాటకలోని బళ్లారి నుంచి భక్తులు తరలిచ్చి దర్గాలో చక్కెర చదివింపులు చేయించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ బొంబాయి నుంచి వచ్చిన ప్రత్యేక కచేరీ బృందం నుంచి గొప్ప ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



అక్రమ మద్యాన్ని చూపుతున్న సెబ్ పోలీసులు

కళ్యాణదుర్గం: పట్టణ సమీపంలోని బ్రహ్మయ్య గుడి సమీపంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ పోలీసులు పట్టుకున్నారు. కళ్యాణదుర్గానికి చెందిన పూజారి మురళీతో పాటు పలువురు రెండు ద్విచక్ర వాహనాల్లో కర్ణాటక నుంచి టెట్రా ప్యాకెట్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.82,884 ఉంటుందని సెబ్ అధికారులు తెలిపారు. రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, పరారైన వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. దాడులలో డీటీఎఫ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, సెబ్ ఎస్‌ఐ క్రిష్ణానాయక్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మోగా రక్తదాన శిబిరం



విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందిస్తున్న సీఐ హరినాథ్

ఉరవకొండ: స్థానిక మహాత్మా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్), జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం మోగా రక్తదాన శిబిరాన్ని ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, కళాశాల కరస్పాండెంట్ షాజహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ శిబిరంలో దాదాపు 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బసవరాజు, ఏఓ కెకె ప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ, సంజయ్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర

కణేకల్లు: గెనిగెర గ్రామంలోని గొల్లలదొడ్డిలో బుధవారం మారెమ్మ జాతర ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్ల గోపాల్, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కణేకల్లు పట్టణ టీ.కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఈ- క్రాప్ బుకింగ్ పూర్తి

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఈ- క్రాప్ బుకింగ్ వందశాతం పూర్తయినట్లు ఏఓ నిర్మల్ కుమార్ బుధవారం తెలిపారు. 32,280 ఎకరాల సాధరణ సాగు విస్తీర్ణం కాగా 32,410 ఎకరాల్లో ఈక్రాప్ బుకింగ్ పూర్తయిందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పార్వతినగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన రామాంజనేయులు కుటుంబానికి భావనారుషి పద్మశాలి సంఘం అండగా నిలిచింది. సంఘంతోపాటు దాతలు అందజేసిన రూ.9,500 నగదును బాధిత కుటుంబానికి అందించారు. సంఘం పెద్ద గోవిందరాజు, సభ్యులు పాల్గొన్నారు.

పాఠకుల సంఖ్య పెంచాలి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా

రాయదుర్గంటౌన్: పాఠకుల సంఖ్య పెంచాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా సిబ్బందికి సూచించారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆమెను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పాఠకుల సంఖ్యను పరిశీలించి ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ ప్రతాప్‌రెడ్డితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’తో పేదలకు రక్ష



వైద్య శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



కంబదూరు మండలం కర్తనపర్తిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



కళ్యాణదుర్గం: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న దృశ్యం

ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ పాలడగు వంశీ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గడిచిన నాలుగేళ్లలో వైద్య రంగంలో దాదాపు 57 వేల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాకుండా ఆసుపత్రుల అభివృద్ధికి దాదాపు రూ.4 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో 10,700 వైద్యశిబిరాలు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, బెస్త, కురుబ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు రమణ, గోవిందులు, లత్తవరం తాండా సర్పంచ్ అన్నపూర్ణ, ఎంపీటీసీ చిట్టెమ్మ, ఎంపీడీఓ అమృతరాజ్, పార్టీ రూరల్ అధ్యక్షుడు సుంకన్న, మండల సమన్వయ కర్త మూలగిరిపల్లి ఓబన్న, నాయకులు రామ్మూర్తి, వెంకటేష్ నాయక్, ప్రసాద్, నాగరాజు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని పీసీ. ప్యాపిలి కొత్తకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మారుమూల గ్రామాలకు సైతం వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కేవీ.రమణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతువిభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, పీఏసీఎస్‌అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఎంపీపీరమావత్‌దేవి, వైఎస్ఎ ంపీ పీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచులు జ్యోతిభాయి, మోనాలిసా, జగదీష్, సీ నీయర్ నాయకుడు రామచంద్రారెడ్డి, ఎంఎల్ఓ తేజేశ్వరరెడ్డి, ఎస్టీసెల్‌అధ్యక్షుడు చంద్రానాయక్, ఎస్సీసెల్‌ఉపాధ్యక్షుడు కిష్టప్ప, బీసిసెల్‌ఉపాధ్యక్షుడుప్యాపిలిరమేష్, యువజనవిభాగం ఉపాధ్యక్షుడు వీరాంజి, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మాబుసాబ్, ఎస్సీ సెల్ కార్యదర్శి బీమా, ఎస్టీసెల్ కార్యదర్శి విజయ్‌కుమార్, మాజీఎంపీటీసీ సీతమ్మ, మైనార్టీ సెల్ కార్యదర్శి వలి, వైద్యులు గంగాధర్, పద్మ, ఎంపీడీఓ విజయలలిత పాల్గొన్నారు.

నేడు ఇప్పేరులో..

కూడేరు: మండల పరిధిలోని ఇప్పేరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి సరిత, తహసీల్దార్ శేషారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

బెళుగుప్ప: మండలంలోని దుద్దేకుంటలో బుధవారం సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 380 మందికి వైద్య పరీక్షలు చేసి, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద 20 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి రెఫర్ చేశారు. కార్యక్రమంలో బెళుగుప్ప పీహెచ్‌సీ వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి, ఎంపీడీఓ రామచంద్ర, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్లులో సర్పంచ్ తాసి సుశీల అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీటీసీ ఓబుళేసు, మాజీ సర్పంచు భీంరెడ్డి, ఉమాశంకర్, సురేష్ యాదవ్, ప్రసాదు, హంపయ్య, వైద్యులు ప్రతిమ, రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి సోమయ్య పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని డాక్టర్ విజయేంద్ర అన్నారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు సుగుణ, ఎంపీపీ మారుతమ్మ, వైఎస్సార్‌సీపీ పార్టీ సీనియర్ నాయకులు తలారి వెంకటేశులు, జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, గుద్దెళ్ల సర్పంచు బాపూజీ, ఎంపీడీఓ సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని కర్తనపర్తిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును నిర్వహించారు. 290 మందిని వైద్యులు పరీక్షించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ శివ, ఎంపీడీఓ సుధాకర్ రాజు, వైద్యులు ఆసియ, ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: లింగదహాళ్ గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వృద్ధులకు కంటి వెలుగు కింద కళ్లద్దాలు అందించారు. ఎంపీడీఓ షకీలాబేగం, సర్పంచ్ లింగన్న, వైద్యాధికారులు కుమారరాజా, గీతాభార్గవి, సూపర్‌వైజర్‌లు శివప్రసాద్, ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఎర్రమ్మ, రత్నమ్మ, పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: కలుగోడు గ్రామంలో సర్పంచ్ కవిత అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు బాలాజీనాయక్, రాంకిశోర్, హరిణి, కనకప్రియ ఆధ్వర్యంలో 226 మందకి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డీఎల్‌డీఓ శంకర్, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, సీహెచ్‌ఓ మురళీధర్ పాల్గొన్నారు.

కణేకల్లు: బ్రహ్మసముద్రం గ్రామంలో బుధవారం సర్పంచు కురుబ వన్నప్ప అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. డాక్టర్‌లు రమేష్‌నాయక్, చంద్రమనోహర్, విజయకుమార్‌నాయక్ 263 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాయదుర్గం: డి హీరేహాళ్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ హసీనభాను, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ఎంపీడీఓ బాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వరరెడ్డి, డీటీ బసవ కుమార్ పాల్గొన్నారు.

బహుజనుల పక్షపాతి సీఎం జగన్



మాట్లాడుతున్న బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ

కూడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహుజనుల పక్షపాతి. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ అన్నారు. బుధవారం 31 మందితో కూడిన వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిటీ సభ్యులంతా కలసికట్టుగా పని చేస్తూ 2024లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. చంద్రబాబు అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అధ్యక్షుడిగా బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా రామచంద్ర, వెంకటేశులు, ట్రెజరర్‌గా గంగమ్మ, జనరల్ సెక్రెటరీలుగా రామాంజనేయులు, నీలకంఠా రెడ్డి, రామ్మోహన్, సెక్రటరీలుగా రమేష్, సుబ్బయ్య, వెంకట రామి రెడ్డి, ఎర్రిస్వామి, రామాంజనేయులు, విజయభాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రవీంద్ర, ధనుంజయ, రాచన్నగౌడ్, వెంకటేష్, నరేష్, శంకర్‌నాయక్, హనుమంత నాయక్, పెన్నోబులేసు, బెస్త ఎర్రిస్వామి, శివరామి రెడ్డి, ఓబుళమ్మ, జయప్రకాష్, ఎర్రిస్వామి, సూరి, ఎర్ర నాగప్ప, ఎర్రిస్వామి, వడ్డే రామన్న, అక్కులన్న మండల కమిటీలో చోటు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, సచివాలయాల మండల కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు గంగాధర్ వైఎస్సార్‌సీపీ నేతలు తుప్పటి హరీష్, ఎర్రిస్వామి, రాచన్నగౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందవాడలో ఆక్రమణల తొలగింపు



జేసీబీతో ఆక్రమణలను తొలగిస్తున్న పోలీసులు, అధికారులు

బొమ్మనహాళ్: గోవిందవాడలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఆక్రమణలు తొలగించారు. గ్రామంలో 174-బి2 సర్వేనంబర్ 3.85 ఎకరాలు ప్రభుత్వ భూమి(గ్రామకంఠం)ని 28 మంది ఆక్రమించి అందులో గడ్డివాములు, రేకులషెడ్లు నిర్మించుకున్నారని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆ స్థలంలోనే ప్రభుత్వం ఇంటి పట్టాలను పంపిణీ చేసిందని, గామ కంఠం భూమిని ఖాళీ చేయాలని ఆక్రమణదారులకు మూడు సార్లు నోటీసులను ఇచ్చినా వారు పట్టించుకోలేదన్నారు. దీంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. రాయదుర్గం పట్టణ, రూరల్ సీఐలు లక్ష్మన్న, యుగంధర్, శ్రీనివాసులు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, ఎస్‌ఐలు శివ, సునీత, ఆర్‌ఐ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి లోకేష్, వీఆర్‌ఓ రామన్న తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సమావేశం



ఏపీఓ నీరజను ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు

రాయదుర్గం రూరల్: మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై తమకు సమాచారం ఇవ్వడం లేదని ప్రజాప్రతినిధులు అధికారులపై మండిపడ్డారు. ఉపాధి హామీ, విద్యుత్, విద్య, వైకేపీ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. జగన్న కాలనీల్లోని సౌకర్యాల కల్పన, ఇళ్ల బిల్లులు, వైద్యం తదితర అంశాలపై చర్చించారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని కో ఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా ఎంపీడీఓ కొండయ్యను కోరారు. వైస్ ఎంపీపీ శాంతాబాయి, తహసీల్దార్ మారుతి, ఏఓ చిక్కణ్ణ, ఈఓపీఆర్డీ రంగనాయకులు, ఎంఈఓలు నాగమణి, వెంకటరమేష్, హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్, హార్టికల్చర్ అధికారి మౌనిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పథకాలను రైతులకు వివరించండి



జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డిని సన్మానించిన అధికారులు

వజ్రకరూరు: రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అందించాలని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం కమలపాడులో టి.రాజశేఖర్ రెడ్డిని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏఓ) ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపీపీడీ ఫీరోజ్‌ఖాన్, ఉద్యానశాఖ డీడీహెచ్ రఘునాథ రెడ్డి తదితరులు కలిశారు. పంట సంజీవని పథకంలో రైతులకు అందచేసిన పరికరాల పరిశీలన, వాటి పురోగతి, ఈ-క్రాప్ బుకింగ్, పంటల నమోదు, ఈ-కేవైసీ, రైతు భరోసా కేంద్రాల పనితీరుపై ఆరా తీశారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సేవలు, ఎరువులు, విత్తనాల తదితర వాటిని అధికారులు వివరించారు. అనంతరం వజ్రకరూరులోని రైతు భరోసా కేంద్రాన్ని డీఏఓ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మండలంలోని గంజికుంట గ్రామంలో పంటసంజీవని పథకం కింద రైతులకు అందచేసిన పరికరాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ ఏడీ పద్మజ, వ్యవసాయ అధికారి మధుకర్, ఎంపీఈఓ ప్రమీల పాల్గొన్నారు.

పరామర్శ

వజ్రకరూరు: గ్రామ వలంటీర్ బెస్త లింగమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని పీసీ. ప్యాపిలికొత్తకోట గ్రామానికి చెందిన లింగమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కేవీ.రమణ, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచు జ్యోతిబాయి, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళల ఆర్థిక అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో మండలానికి చెందిన ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాల సభ్యులకు ఉన్నతి పథకం కింద సున్నా వడ్డీ రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా మహిళలకు రూ.50 వేలు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు స్వశక్తితో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 125 మంది మహిళలకు ఉన్నతి ద్వారా రూ.54.10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని మోసగించారని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పథకం మహిళల పేరుతో అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు నారాయణస్వామి, మల్లికార్జున, రామాంజినేయులు, ఖజప్ప తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖ ఉద్యోగుల సమ్మె



రాయదుర్గంలోని పోస్టాఫీసు ముందు ధర్నా చేస్తున్న తపాలా ఉద్యోగులు



కంబదూరులో నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

రాయదుర్గంటౌన్: డిమాండ్ల తీర్చాలని కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు ఒక రోజు సమ్మె చేపట్టారు. బుధవారం పట్టణంలోని ఓబుళాచారీ రోడ్డు వద్ద నున్న ప్రధాన పోస్టాఫీసు వద్ద నిరసన తెలియజేశారు. జీడీఎస్ యూనియన్ కార్యదర్శి కిష్టప్ప, బ్రహ్మానందరెడ్డి, బంగి అనిల్ మాట్లాడుతూ 8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. జీడీఎస్ యూనియన్ నాయకులు పద్మనాభరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరసన

కంబదూరు: డిమాండ్ల సాధనకై కంబదూరు మండలంలోని తపాలా ఉద్యోగులు ఒక్క రోజు సమ్మె చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద తపాల ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ పోస్టుమాస్టర్ రవికుమార్‌కు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

బెళుగుప్ప: గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని పోస్టాఫీసు వద్ద బుధవారం ఆలిండియా డాక్ సేవక్స్ యూనియన్ మండల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. 8 గంటల విధులు, పెన్షన్ వ్యవస్థ అమలు, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. గ్రాట్యూటీని రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించి టార్గెట్ మేళాలతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై ఎస్‌పీఎం ఉషారాణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్లానాయక్, యూనియన్ సభ్యులు జయరాములు, శివానంద, భీమిరెడ్డి, రామకృష్ణ, వన్నూరస్వామి, ఆనంద్, రఫీ, పుష్పాంజలి, శారద, గాయిత్రి, ఉమాదేవి, శ్వేత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు వెళ్లి పింఛన్ అందజేత

కుందుర్పి: మండలంలోని తెనగలు గ్రామానికి చెందిన దివిగంటి సిద్ధప్ప అనారోగ్యంతో పక్షం రోజులుగా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ హరజన శకుంతల సొంత ఖర్చులతో బుధవారం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి సిద్ధప్పకు పింఛన్ అందించారు.

11న మండల సర్వసభ్య సమావేశం

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 11న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎంకే బాషా బుధవారం తెలిపారు. సర్పంచులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌కు ఘన నివాళి



విజయ్‌కుమార్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నా దొరై

బ్రహ్మసముద్రం: మండలంలోని బొమ్మగానిపల్లి వంక తాండకు చెందిన విజయ్ కుమార్ నాయక్ (51) రాగులపాడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా మృతి చెందారు. అంత్యక్రియల కోసం మృతదేహాన్ని స్వగ్రామానికి బుధవారం తీసుకువచ్చారు. జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అన్నాదొరై, జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, సర్పంచ్ ఆదినారాయణరెడ్డి తదితరులు విజయ్‌కుమార్ నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పనిచేసిన వివిధ గిరిజన పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తోటి ఉద్యోగులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

వజ్రకరూరు: మండలంలోని పీసీ.ప్యాపిలితండాలో గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా మంజూరూన నిధులతో బుధవారం సీసీ రోడ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విశ్వ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైన్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా వసుంధర

రాయదుర్గంటౌన్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా పట్టణానికి చెందిన జింకా వసుంధర రెండోసారి నియమితులైంది. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని చిత్తశుద్ధితో కృషి చేస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.

అధికారుల చర్యలు భేష్



పంచాయతీ కార్యదర్శులకు కిట్లను అందిస్తున్న మండల ప్రత్యేక అధికారిణి కుష్బుకొఠారి

ఉరవకొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎంపీడీఓ అమృతరాజ్, ఈఓ గౌస్‌సాహెబ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండ రామిరెడ్డి చేపడుతున్న చర్యలు అభినందనీయమని బీసీ వెల్ఫేర్ డీడీ, మండల ప్రత్యేక అధికారిణి కుష్బు కొఠారి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారన్నారు. ఇందులో ప్రజాప్రతినిధుల సహకారం కుడా ఉందన్నారు. అనంతరం పట్టణంలోని 20 వార్డులకు అవసరమయ్యే చెత్తకుండీలు, దోమల నివారణకు మందులు పంపిణీ చేశారు.

మట్కా బీటరు అరెస్ట్

అనంతపురం క్రైం: నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో మట్కా బీటరు రమేష్‌ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద మట్కా పట్టీలతో పాటు రూ.1,05,900 నగదు స్వాధీనం చేసుకున్నారు.